ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 02.02.2026 సమయం: 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈరోజు నుండి ఆరు రోజుల పాటు ఒడిశా, ఛత్తీస్‌గఢ్‌లలో పర్యటిస్తారు.
2. కేంద్ర బడ్జెట్ - విప్లవాత్మక సంస్కరణలతో, దేశ ఆర్థిక పునాదులను బలోపేతం చేస్తుందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు.
3. ఢిల్లీ, హర్యానా, పంజాబ్, చండీగఢ్, ఒడిశా, పశ్చిమ బెంగాల్, సిక్కిం, పశ్చిమ ఉత్తరప్రదేశ్‌లలో ఈరోజు దట్టమైన పొగమంచు కురుస్తుందని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది.
4. ఐసిసి పురుషుల అండర్-19 క్రికెట్ వన్డే ప్రపంచ కప్‌లో భాగంగా నిన్న జింబాబ్వేలోని బులవాయోలో జరిగిన మ్యాచ్‌లో భారత్, పాకిస్థాన్‌పై 58 పరుగుల తేడాతో విజయం సాధించింది.

----------------------------

**REV. PREZ VISIT**

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈరోజు నుండి ఆరు రోజుల పాటు ఒడిశా, ఛత్తీస్‌గఢ్‌లో పర్యటిస్తారు. ఈ పర్యటనలో భాగంగా రాష్ట్రపతి ఒడిశాలోని బాలాసోర్‌లోని ఫకీర్ మోహన్ విశ్వవిద్యాలయం స్నాతకోత్సవంలో పాల్గొని, అక్కడ కొత్తగా నిర్మించిన ఆడిటోరియంను ప్రారంభిస్తారు. బుధవారం రాష్ట్రపతి రైరంగ్‌పూర్‌లోని మహుల్దిహాలో ఉన్న ప్రభుత్వ బాలికల ఉన్నత మాధ్యమిక పాఠశాలలో భాంజ్‌బీర్ సునారం సోరెన్ విగ్రహాన్ని ఆవిష్కరించి, విద్యార్థులతో ముచ్చటిస్తారు. ప్రభుత్వ ఆయుర్వేద వైద్య కళాశాల, ఆసుపత్రి, ఓయూఏటీ క్యాంపస్, ఆర్చరీ సెంటర్, నగర సుందరీకరణ, డ్రైనేజీ ఆధునీకరణ వంటి వివిధ ప్రాజెక్టులను ప్రారంభించి,

శంకుస్థాపనలు చేస్తారు. ఈ నెల 6వ తేదీన సిమ్లిపాల్‌లో గిరిజన వర్గాల మహిళలు, యువతతో రాష్ట్రపతి ముచ్చటిస్తారు. భువనేశ్వర్‌లో గ్లోబల్ ఫైనాన్స్ అండ్ టెక్నాలజీ నెట్‌వర్క్ తో కలిసి ఒడిశా ప్రభుత్వం నిర్వహిస్తున్న 'బ్లాక్ స్వాన్ సమ్మిట్ - ఇండియా' కార్యక్రమానికి హాజరవుతారు. ఈ నెల 7వ తేదీన, రాష్ట్రపతి ఛత్తీస్‌గఢ్‌లోని జగదల్‌పూర్‌లో 'బస్తర్ పండమ్ 2026' ఉత్సవాన్ని ప్రారంభిస్తారు.

**NSD**

---------------------

**PM**

కేంద్ర బడ్జెట్ - విప్లవాత్మక సంస్కరణలతో, దేశ ఆర్థిక పునాదులను బలోపేతం చేస్తుందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. ఈ బడ్జెట్ చారిత్రాత్మకమైనదిగా, దేశ సంస్కరణలను, దీర్ఘకాలిక వృద్ధిని వేగవంతం చేయడానికి స్ఫూర్తిదాయకంగా ఉందని మోదీ అభివర్ణించారు. దేశ యువత కొత్త శిఖరాలను అధిరోహించడానికి నూతన అవకాశాలను కల్పిస్తాయని అన్నారు.

**S/B – PM MODI**

**NSD**

---------------------

**NIRMALA**

ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ నిన్న పార్లమెంట్ లో 2026-27 కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. తయారీ, మౌలిక సదుపాయాలు, ఉద్యోగ కల్పన రంగాలకు బడ్జెట్ లో మంచి ప్రోత్సాహాన్ని ఇచ్చారు. అలాగే సరళమైన పన్ను చెల్లింపులను ప్రతిపాదించారు. దేశీయ ఎలక్ట్రానిక్స్, సెమీకండక్టర్ సామర్థ్యాలను విస్తరించడం, రిస్క్ ను తగ్గించడం, మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు, అభివృద్ధి చెందుతున్న సాంకేతిక పరిజ్ఞానాల్లో దేశ యువతకు నైపుణ్యం కల్పించడం, పన్ను చెల్లింపుదారులు, దిగుమతిదారులకు అనుమతులను సులభతరం చేయడం, ప్రపంచ అనిశ్చితి మధ్య అభివృద్ధిని కొనసాగించడానికి బహుముఖ వ్యూహాలను సీతారామన్ రూపొందించారు. ఈ ఏడాది ఏప్రిల్ 1 నుండి అమలులోకి వచ్చే

ఆదాయపు పన్ను చట్టంలో నిర్మాణాత్మక సంస్కరణ  వర్తిస్తాయి. ఇందులో సరళమైన నియమాలు, పునఃరూపకల్పన చేసిన ఫారమ్‌లు ఉన్నాయి.

**S/B-FM - PURPOSE OF TAX PROPOSAL**

**NSD**

---------------------

**UNION MINSTERS REX- BUDGET: PM- BUDGET EARLY:**

పలువురు కేంద్ర మంత్రులు బడ్జెట్ పట్ల హర్షం ప్రకటించారు. కేంద్ర రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ మాట్లాడుతూ... 2026–27 బడ్జెట్ ను దేశ పౌరుల భావోద్వేగాలు, ఆశలను నెరవేర్చే బడ్జెట్‌గా అభివర్ణించారు.

BYTE ... రాజ్ నాథ్ సింగ్

కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ కేంద్ర బడ్జెట్ 2026–27ను దేశ సమగ్ర అభివృద్ధికి, వికసిత్ భారత్ నిర్మాణానికి బలమైన పునాదిగా పేర్కొన్నారు.

BYTE ... అశ్విని వైష్ణవ్

కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరెన్ రిజిజు మాట్లాడుతూ... ఈ బడ్జెట్ రాజకీయ బడ్జెట్ కాదని, వికసిత్ భారత్ కోసం స్పష్టమైన దృష్టితో రూపొందించిందని అన్నారు.

BYTE ... కిరెన్ రిజిజు

**NSD**

---------------------

**CONGRESS BUDGET-REAX**

2026–27 కేంద్ర బడ్జెట్ పై కాంగ్రెస్ పార్టీ తీవ్ర విమర్శలు గుప్పించింది. మన దేశం ఎదుర్కొంటున్న అనేక ఆర్థిక, సామాజిక, రాజకీయ సవాళ్లకు ఈ బడ్జెట్ ఒక్క పరిష్కారాన్నీ కూడా అందించడం లేదని కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే విమర్శించారు. లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ మాట్లాడుతూ... నిరుద్యోగ యువత, వెనకబడి పోతున్న తయారీ రంగం, పెట్టుబడిదారులు మూలధనాన్ని వెనక్కి తీసుకోవడం, అలాగే సంక్షోభంలో ఉన్న రైతులు వంటి అనేక కీలక అంశాలను ఈ బడ్జెట్ పూర్తిగా విస్మరించిందని విమర్శించారు.

**NSD**

---------------------

**IMD - WEATHER**

ఢిల్లీ, హర్యానా, పంజాబ్, చండీగఢ్, ఒడిశా, పశ్చిమ బెంగాల్, సిక్కిం, పశ్చిమ ఉత్తరప్రదేశ్‌లలో ఈరోజు దట్టమైన పొగమంచు కురుస్తుందని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. ఉత్తరప్రదేశ్, జమ్మూ కాశ్మీర్, లద్దాఖ్, గిల్గిట్-బాల్టిస్తాన్, ముజఫరాబాద్‌లలో రాబోయే రెండు రోజుల్లో ఉరుములు, మెరుపులతో కూడిన ఈదురుగాలులు వీస్తాయని వాతావరణ శాఖ పేర్కొంది. తూర్పు రాజస్థాన్, తూర్పు ఉత్తరప్రదేశ్, మధ్య మహారాష్ట్ర, ఉత్తరాఖండ్‌లలోని కొన్ని ప్రాంతాల్లో ఈరోజు ఉరుములతో కూడిన వర్షాలు కురుస్తాయని IMD తెలిపింది. ఇలా ఉండగా పశ్చిమ హిమాలయ ప్రాంతంలో రాబోయే రెండు, మూడు రోజులు అక్కడక్కడ వర్షాలు కురుస్తాయని తెలిపింది.

**NSD**

---------------------

**U-19 CRICKET - IND VS PAK**

ఐసిసి పురుషుల అండర్-19 క్రికెట్ వన్డే ప్రపంచ కప్‌లో భాగంగా నిన్న జింబాబ్వేలోని బులవాయోలో జరిగిన మ్యాచ్‌లో భారత్, పాకిస్థాన్‌పై 58 పరుగుల తేడాతో విజయం సాధించింది. భారత్ నిర్దేశించిన 253 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో పాకిస్తాన్ 46.2 ఓవర్లలో 194 పరుగులకే ఆలౌట్ అయింది.

మొదట బ్యాటింగ్ చేసిన భారత జట్టు 49.5 ఓవర్లలో 252 పరుగులకు ఆలౌటైంది. వేదాంత్ త్రివేది అత్యధికంగా 68 పరుగులు చేశాడు. ఈ విజయంతో భారత్ సెమీఫైనల్‌కు చేరుకుంది. ఈ నెల 4న సెమీ ఫైనల్ లో ఆఫ్ఘనిస్తాన్‌తో తలపడుతుంది. మరో సెమీఫైనల్‌లో ఆస్ట్రేలియా 3న ఇంగ్లాండ్‌తో తలపడనుంది. సెమీఫైనల్ విజేతలు ఫిబ్రవరి 6న జరిగే ఫైనల్లో తలపడతారు.

**NSD**

---------------------

**REV. EVE. TENNIS-AUSTRALIAN OPEN**

రాడ్ లేవర్ అరేనాలో జరిగిన ఆస్ట్రేలియన్ ఓపెన్ టెన్నిస్ సింగిల్స్ ఫైనల్ లో సెర్బియా

ఆటగాడు నొవాక్ జకోవిచ్ పై - స్పెయిన్ ఆటగాడు అల్కారాస్ విజయం సాధించారు. పురుషుల సింగిల్స్ ఫైనల్లో అల్కారాజ్, జొకోవిచ్‌ను 2-6, 6-2, 6-3, 7-5 సెట్ల తేడాతో ఓడించి తొలి ఆస్ట్రేలియన్ ఓపెన్ టైటిల్‌ను గెలుచుకున్నారు. జొకోవిచ్ ఇంత వరకు పాల్గొన్న 11 ఆస్ట్రేలియన్ ఓపెన్ ఫైనల్స్ లో తొలిసారి ఓటమి చెందారు.

**NSD**

--------------------

Finance Minister Nirmala Sitharaman presented the Union Budget 2026-27, giving a strong push to manufacturing, infrastructure and job creation, while proposing a simpler tax and customs regime. In her ninth consecutive Budget in Parliament, Ms Sitharaman laid out a multi-pronged strategy to sustain growth amid global uncertainty, including expanding domestic electronics and semiconductor capabilities, de-risking infrastructure projects, skilling India's youth for emerging technologies, and easing compliance for taxpayers and importers.

A major structural reform comes with the Income Tax Act, 2025, effective April 1, 2026, containing simpler rules and redesigned forms. Budget 2026 provided compliance relief for individuals, including extended timelines for revising returns to March 31 from December 31 earlier, staggered ITR due dates, and easier filing of Form 15G/15H through depositories.

**[S/B-FM - PURPOSE OF TAX PROPOSAL -22 SECS]**

**<><><>**

Prime Minister Narendra Modi has said that the Union Budget is human-centric and strengthens India's foundation with path-breaking reforms. Prime Minister also described it as historic and a catalyst for accelerating the country's reform trajectory and long-term growth. In remarks following the presentation of the Budget, Mr Modi said the proposals will energise the economy, empower citizens and give India's youth fresh opportunities to scale new heights. Calling the government's reform agenda a "Reform Express," Prime Minister said, the reform express that India is riding today will gain new energy and new momentum from this budget.

**[S/B- PM 2047 VIKSIT BHARAT ADHAR - 22 SECS]**

**<><><>**

**SHUKLA** **MP-II**

**02.02.2026**

**U-19 CRICKET - IND VS PAK**

In the ICC Men's Under-19 Cricket ODI World Cup, India defeated arch rivals Pakistan by 58 runs at the Queens Sports Club in Bulawayo, Zimbabwe yesterday. Chasing a target of 253 runs, Pakistan were bundled out for 194 in 46.2 overs. For India, Ayush Mhatre and Khilan Patel took three wickets each, while RS Ambrish, Henil Patel, Kanishk Chouhan and Vihaan Malhotra claimed a wicket each. Kanishk Chouhan was declared Player of the Match.

Earlier, Vedant Trivedi's fighting half-century and a crucial partnership between Kanishk Chouhan and Khilan Patel helped India to post 252 on board in 49.5 overs. Vedant Trivedi scored 68. With this victory, India entered the semifinal and will take on Afghanistan on 4th of this month. In the other semifinal Australia will meet England on 3rd. The winners of semifinal will meet in the summit clash on 6th February.

**CB/CRICBUZZ/0410**

**SHUKLA** **MP-I**

**02.01.2026**

**REV. PREZ VISIT**

President Droupadi Murmu will be on a six-day visit to Odisha and Chhattisgarh beginning today. During the visit, the President will attend the convocation ceremony of Fakir Mohan University at Balasore and inaugurate its newly constructed Auditorium. On Wednesday, the President will unveil the statue of Bhanjbir Sunaram Soren and interact with students at Government Girls' Higher Secondary School, Mahuldiha, Rairangpur. She will also inaugurate and lay foundation stones for various projects such as the Government Ayurveda Medical College and Hospital, OUAT Campus, Archery Centre, City **beautification** and drainage upgradation projects. The President will interact with women and youth of tribal communities at Simlipal on the 6th of this month. She will also grace the 'Black Swan Summit, India' being organised by the Government of Odisha in collaboration with Global Finance and Technology Network at

Bhubaneswar. On the 7th of this month, the President will inaugurate the 'Bastar Pandum 2026' festival at Jagdalpur in Chhattisgarh.

**CB/Suparna/0556**

**GAURAV** **EP-I**
**01-02-2026**
**IMD - WEATHER**

The Indian Meteorological Department has forecast dense fog over Delhi, Haryana, Punjab, Chandigarh, Odisha, Sub-Himalayan West Bengal, Sikkim and West Uttar Pradesh tomorrow. The weather agency has predicted thunderstorms, lightning and gusty winds over West Uttar Pradesh, Jammu and Kashmir, Ladakh, Gilgit-Baltistan and Muzaffarabad during the next two days. According to IMD, thunderstorms accompanied by lightning are also likely at isolated places over East Rajasthan, East Uttar Pradesh, Madhya Maharashtra and Uttarakhand tomorrow. Meanwhile, Scattered rainfall or snowfall activity is likely to prevail over the Western Himalayan Region for the next two to three days.

**<><>ROHAN/RISHU/1939 HRS**